విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ



**హైదరాబాద్,మే2చట్టం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం చంద్రబాబు, తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్యుల సలహాలను పాటించాలని కూడా చెప్పారు.తనను పలకరించడానికి వచ్చిన సిఎం చంద్రబాబుకు పవన్ కృతజ్ఞతు తెలిపారు.


సంపుటి : 14 • సంచిక : 110 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 3 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-


## హోర్ముజ్ జలసంధింపై కొత్త నియమాలు

- పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు
- ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన



**టెహ్రాన్,మే2 చట్టం న్యూస్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉంటాయన్నారు. సముద్ర భద్రతను

మిగతా 2వ పేజీలో..

## పాశ్చాత్య ప్రభావంతో మన దేశంలోనూ మార్పులు

- సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత
- ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు,మే2 చట్టం న్యూస్:** పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చు కోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటా చలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు

మిగతా 2వ పేజీలో..



## కోడెల శివప్రసాద్ జయంతి

### నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్



**అమరావతి,మే2 చట్టం న్యూస్:** టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కోడెల శివప్రసాద రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ... పేదలకు రూపాయి వైద్యుడిగా కోడెల సేవలందించారని గుర్తు చేశారు. సంఘ విద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారన్నారు. పల్నాడు అభివృద్ధికి కృషి చేసిన దూరదృష్టి ఉన్న నాయకుడు

మిగతా 2వ పేజీలో..

## 200 సీట్లలో గెలవబోతున్నాం

### ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమన్న మమత



**కోల్‌కతా,మే2 చట్టం న్యూస్:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఈనెల 4న కౌంటింగ్ జరుగనుండటంతో కౌంటింగ్ ఏజెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారంనాడు ఆమె మాట్లాడారు. '200కు పైగా సీట్లతో మనం గెలవబోతున్నాం' అని ఈ సందర్భంగా మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ కేవలం స్టాక్ మార్కెను మభ్యపెట్టేందుకే తప్ప మరొకటి కాదని, 2021, 2024లోనూ వాళ్లు ఇదే చేశారని, ఇప్పుడు కూడా జరిగిందదేనని మమతా బెనర్జీ వివరించారు. సీఏపీఎఫ్ దౌర్యనాలకు గురైన టీఎంసీ

మిగతా 2వ పేజీలో..

## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

### కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం



**న్యూఢిల్లీ,మే2 :** సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహా, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ

మిగతా 2వ పేజీలో..

# రీపోలింగ్ లోనూ భారీగా ఓటింగ్

- బారులు తీరి ఓటేసిన జనం
- 90శాతం పోలింగ్ నమోదు




**కోల్‌కతా,మే2 చట్టం న్యూస్:** పశ్చిమబెంగాల్ సౌత్ 24 పరగణాల జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 15 బూత్‌లలో శనివారంనాడు రీపోలింగ్ ముగిసింది. మగ్రహాట్ పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గం లోని 11 పోలింగ్ స్టేషన్లు, డైమండ్ హార్బర్‌లోని 4 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలతో ముగిసింది. 90 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికార వర్గాలు తెలిపాయి.దకాగా, ఉదయం 11 గంటల వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఆ తర్వాత సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా టీఎంసీ కార్యకర్తలు ఓటర్లను అడ్డుకున్నట్టు బీజేపీ కార్యకర్తలు ఆరోపించగా, ఓటింగ్ ప్రక్రియకు బీజేపీ కార్యకర్తలు అడ్డుపడుతున్నట్టు టీఎంసీ కార్యకర్తలు ఆరోపించారు. దీనికితోడు, ఫాల్టాలో స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు. టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారని, వారు గెలిస్తే తమ ఇళ్లు తగులబెడతారని, రక్తపాతం తప్పదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు భారీగా బలగాలను మోహరించినా టీఎంసీ గూండాల హింస, ఆందోళనకు ఆగడం లేదని బీజేపీ ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లోని ఒక స్ట్రాం÷-రగ్‌రూమ్‌ను అనుమతి లేకుండా కొందరు తెరిచారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుందని, స్థానికులను బెదిరించిన టీఎంసీ గూండాలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించిందని అధికారులు చెప్పారు.

## విజయవాడ నుంచే హజ్ ఏర్పాట్లు

### మంత్రి ఫరూక్ వెల్లడి



**నెల్లూరు,మే2 :** వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని వ ు ు న్లి ం ల ం ద ర ా విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం' అని మంత్రి ఎండీ ఫరూఖ్ అన్నారు. విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు బయలుదేరారు. యాత్రికులకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ. 1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల సంక్షేమం, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి ఫరూక్ అన్నారు. దేవాదాయ శాఖ కంటే ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డుకు భారీగా ఆస్తులున్నాయి. కానీ.. గత ప్రభుత్వాల హయాంలో అవన్నీ నిర్వీర్యమయ్యాయి. అయితే.. ప్రస్తుత వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లింల అభివృద్ధికి విశేషమైన కృషి జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎండీ ఫరూఖ్ మాట్లాడుతూ.. 'పేద మహిళలు, యువత కోసం ప్రత్యేకంగా కంప్యూటర్ సెంటర్లు, టైలరింగ్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించాం. వీటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నెల్లూరులో

మిగతా 2వ పేజీలో..

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

### ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా

**జమ్మూ,మే2చట్టం న్యూస్:** క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్దార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్‌టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు. అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.



## బీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

- ఎల్ఐసిలో మాత్రం 20శాతానికే పరిమితం
- చట్టానికి చేసిన మార్పులపై కేంద్రం నోటిఫై

**న్యూఢిల్లీ,మే2 చట్టం న్యూస్:** బీమా రంగంలో ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం ఎఫ్‌డీఐ అంటే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ చట్టానికి చేసిన మార్పులను కేంద్రం తాజాగా నోటిఫై చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఎల్‌ఐసీలో మాత్రం ఈ తరహా పెట్టుబడులు 20 శాతానికి పరిమితమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. దీంతో, విదేశీ పెట్టుబడి దారులు భారతీయ ఇన్సూరెన్స్ కంపెనీల్లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, ఈ పెట్టుబడులకు ఐఆర్‌డీఏ అనుమతులు అవసరమని కూడా ఆర్థిక శాఖ తన ప్రకటనలో తెలిపింది. బీమా కంపెనీల్లో ఆటోమేటిక్ రూట్‌లో విదేశీ పెట్టుబడులను 74 శాతం నుంచి 100 శాతానికి పెంచుతూ పార్లమెంటు గతేడాది కొత్త బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. సబ్కా బీమా సబ్కీ రక్షా బిల్లు పేరిట ఇన్సూరెన్స్ చట్టంలో సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లుతో ఇన్సూరెన్స్ రంగంలోకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని అన్నారు. దేశ నలుమూలలకూ ఇన్సూరెన్స్ సేవలు విస్తరిస్తాయని చెప్పారు. ఇప్పటికే విదేశీ పెట్టుబడులకు మార్గాలు ఉన్నప్పటికీ చేయాల్సింది ఇంకా ఎంతో ఉందని కూడా ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు. వివిధ కారణాలతో భారత్‌లో భాగస్వామ్య కంపెనీలు లభించక మిన్నకుండి

మిగతా 2వ పేజీలో..

## ఓట్ల లెక్కంపులో ఇసి మరో కీలక నిర్ణయం

### అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు




**కోల్‌కతా,మే2చట్టం న్యూస్ :** ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి

మిగతా 2వ పేజీలో..

## ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

- సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దు
- అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచన



**అమరావతి,మే2 చట్టం న్యూస్:** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక

మిగతా 2వ పేజీలో..

# విజయవాడ నుంచే హజ్ ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి..
ముస్లిం పిల్లల కోసం ప్రత్యేకంగా కార్పొరేట్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం. డీఎస్సీ పరీక్షల్లో 11 శాతం మంది ముస్లిం యువత ఉద్యోగాలు సాధించారు. మంత్రి లోకేశ్ చొరవతో ఇంటర్మీడియట్ స్థాయిలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 500 మంది పేద ముస్లిం విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. వారి ఖర్చులను వక్ఫ్‌బోర్డే పూర్తిగా భరించనుంది.

# కోడెల శివప్రసాద్ జయంతి

మొదటి పేజి తరువాయి..
కోడెల శివప్రసాదరావు అంటూ సీఎం చంద్రబాబు కొనియాడారు. 'తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కొడాలి శివప్రసాద్ రావు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. 'రూపాయి డాక్టర్'గా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా పల్నాడు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. నూతన ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్పీకర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. పల్నాడు టైగర్‌గా ప్రసిద్ధి చెందిన కొడాలి శివప్రసాద్ రావు జయంతి సందర్భంగా పార్టీకి, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుందామని మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

మొదటి పేజి తరువాయి..
వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది. టీఎంసీ పిటిషన్‌పై తదుపరి ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది. ఏప్రిల్ 13 నాటి ఆ సర్క్యులరే అమలవుతుందని స్పష్టం చేసింది.

# 200 సీట్లలో గెలవబోతున్నాం

మొదటి పేజి తరువాయి..
కార్యకర్తలకు రాబోయే రోజుల్లో తాము రివార్డులిస్తామని చెప్పారు. కాగా, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారంనాడు రీపోలింగ్ జరిగింది. పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ క్రమంలో సౌత్ 24 పరగణాల జిల్లాలోని ఫాల్టాలో టీఎంసీ, బీజేపీ మద్దతుదారుల మధ్య ఘర్షణలు సైతం చోటుచేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల వరకూ ఎలాంటి ఘటనలు జరగనప్పటికీ ఫాల్టాలో స్థానికులు ఆందోళన బాటపట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. టీఎంసీ గూండాలు తమను బెదిరిస్తున్నారని, కేంద్ర బలగాలైన సీఏపీఎఫ్‌ను మోహరించి తమకు రక్షణ కల్పించాలని స్థానికులు రోడ్లపైకి వద్ద ఆందోళనలకు దిగారు. అధికారులు వెంటనే స్పందించడంలో సీఆర్‌పీఎఫ్, ఆర్‌పీఎఫ్ దళాలను మోహరించారు. టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారని, వారు గెలిస్తే తమ ఇళ్లు తగులబెడతారని, రక్తపాతం తప్పదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు భారీ బలగాలు మోహరించినా టీఎంసీ గుండాల హింస, ఆందోళనకు ఆగడం లేదని బీజేపీ ఆరోపించింది. పశ్చిమబెంగాల్‌లోని ఒక స్ట్రాం÷-రగ్‌రూమ్‌ను అనుమతి లేకుండా కొందరు తెరిచారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈనెల 4న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# బీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి..
పోయిన విదేశీ కంపెనీలు దేశంలోకి వస్తాయని చెప్పారు. ఇది అంతిమంగా వినియోగదారులకు లాభం చేకూరుస్తుందని మంత్రి అన్నారు. ఈ రంగంలో పోటీ పెరిగి యూజర్లకు ఇన్సూరెన్స్ ప్రీమియంల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓట్ల లెక్కింపులో ఇసి మరో కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి..
ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. భద్రతకు భరోసా ఇచ్చారు. స్థానిక తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఈ ఆరోపణలను ఖండించారు. ఇదంతా భాజపా పనేనని ఆరోపించారు.

# ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

మొదటి పేజి తరువాయి..
కరెంట్ సమస్యలు తలెత్తిన్నా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఉత్పత్తి , సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దన్నారు. శనివారం విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో ఎక్కడా కరెంట్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

# ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

**పౌరసరఫరాలో అత్యంత అవినీతి  నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఆరోపణలు**

హైదరాబాద్,మే2 : కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్ట్‌లనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగు తోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# హోర్మూజ్ జలసంధిపై కొత్త నియమాలు

మొదటి పేజి తరువాయి..
బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హోర్మూజ్ జలాలు భద్రత, అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్లు ఐఆర్‌జీసీ పేర్కొంది . కాగా, 'పర్షియన్ గల్ఫ్ కేవలం నీలి జలాల కేంద్రం మాత్రమే కాదు. అది మన గుర్తింపు. మన నాగరికతలో ఒక భాగం. ప్రపంచ దేశాల మధ్య అనుసంధాన కేంద్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మార్గం' అని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్న విదేశీ బలగాలకు ఇది ఓ హెచ్చరికగా చూడాలి. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి విషయంలో కొత్త అధ్యాయం మొదలుకానుందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఆర్‌జీసీ నౌకాదళ విభాగం కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధిలోని కీలక సముద్ర మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన సమీకరణాలు, నిబంధనలు సిద్ధమయ్యాయని.. సుప్రీం లీడర్ ఆదేశాలకు అనుగుణంగా వాటిని అమలుచేస్తామని వెల్లడించింది. ఇరాన్ ప్రజల శక్తిసామర్థ్యాలు, గొప్పతనానికి ప్రతీకగా, జీవనోపాధి, ప్రాంతీయ భద్రతకు ఆధారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఐఆర్‌జీసీ నౌకాదళం ఓ ప్రకటన చేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా 'ప్రెస్ టీవీ' తెలిపింది. మరోవైపు.. హర్మూజ్‌లో అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 42 నౌకలను అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇటీవల పర్షియన్ గల్ఫ్ దినోత్సవం సందర్భంగా హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ ఓ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కీలక జలమార్గంపై ఇరాన్ అధికారం, నిర్వహణ అంశాలను అందులో ప్రస్తావించారు. జలసంధి నుంచి వచ్చే ఆదాయాన్ని ఇరాన్ రియాల్స్‌లో వసూలుచేయడం, ఇరాన్‌పై ఆంక్షలు విధించిన, దురాగతాలకు పాల్పడిన దేశాల నౌకలు పరిహారం చెల్లించేలా చూడటం, నౌకల రాకపోకలను మా సైనికులే నియంత్రించేలా చూడటం వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

# పాశ్చాత్య ప్రభావంతో మన దేశంలోనూ మార్పులు

మొదటి పేజి తరువాయి..
ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

# ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ లోగో ఆవిష్కరణలో శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే2 : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు 'ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ ఇటూ ఇ ' అనే అంతర్జాతీయ వేదిక లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలోని వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అంతర్జాతీయ అవకాశాలను అన్వేషించి ప్రపంచ స్థాయిలో విస్తరించే అవకాశాలు కల్పించబడతాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇలాంటి అంతర్జాతీయ వేదికలు వ్యాపారవేత్తలకు, ఎగుమతిదారులకు, యువతకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని అన్నారు. తెలంగాణను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా నిలబెట్టడంలో ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. వ్యాపారులు, ఎగుమతిదారులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్తున్న సందీప్ కుమార్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందిస్తూ, తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చేర్చే మంచి ప్రయత్నమని ప్రశంసించారు. ఈ సిరీస్‌లో భాగంగా మొదటి అంతర్జాతీయ మిషన్ సింగపూర్‌లో మే 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో వ్యాపార అవకాశాలు, భాగస్వామ్యాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్, మార్కెట్ అవగాహనపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. తదుపరి దశలో ఇతర దేశాల్లో కూడా ఇలాంటి మిషన్లు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని గ్లోబల్ సిరీస్‌గా విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌ప్లోర్ టు ఎక్స్‌పాండ్ (ఇ2ఇ) అనేది అంతర్జాతీయ మార్కెట్లను పరిచయం చేసే ఒక సమగ్ర కార్యక్రమం. ఇందులో బిజినెస్ డెలిగేషన్లు, ఎగుమతి ప్రోత్సాహక పర్యటనలు,




విద్యార్థుల గ్లోబల్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వ్యూహాత్మక నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ వేదిక స్థానిక ప్రతిభను అంతర్జాతీయ అవకాశాలతో అనుసంధానించే వంతెనగా పనిచేస్తుంది.

# కూకట్‌పల్లిలో విషాద ఘటన

## నవదంపతుల ఆత్మహత్య

హైదరాబాద్,మే2 : హైదరాబాద్ కూకట్ పల్లిలో విషాదం చోటుచేసుకుంది. కార్తీక్(28), మంజుల(27) అనే నవదంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కార్తీక్ ఉరివేసుకోగా భార్య మంజుల పాయిజన్ తీసుకొన్నట్లు సమాచారం. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. మార్చి 8న పెళ్లి జరగగా రెండు నెలలైనా గడవకముందే ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నవదంపతుల మృతితో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కార్తీక్ మార్కెటింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. మంజుల హౌస్ వైఫ్. మృతుడు సోదరుడు మాట్లాడుతూ.. ఇద్దరు సూసైడ్ చేసుకోవడం మమ్మల్ని కలిచి వేసింది.. మేము షాక్ లో ఉన్నామని తెలిపారు. కార్తీక్ మంజుల సూసైడ్ ఎందుకు చేసుకున్నారో తెలియదు. కార్తీక్ ఎంత ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయలేదన్నారు. తనకు అరగంట క్రితం పోలీసు నుండి మా సోదరుడు సూసైడ్ చేసుకున్నాడని కాల్స్ వచ్చినట్లు తెలిపాడు. దీంతో ఇంటికి చేరుకుని వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ షిఫ్ట్ చేశాం.. బెడ్ రూంలో కార్తిక్ హ్యాంగ్ చేసుకున్నాడు.. మంజుల పాయిజన్ తీసుకుందని తెలిపాడు. కార్తీక్ మంజుల ఇద్దరు మంచిగా ఉండేవారన్నారు. నిన్న సాయంత్రం వారి ఇద్దరితో మాట్లాడాను వారు మంచిగా మాట్లాడారని చెప్పారు. ఎందుకు సుసైడ్ నిర్ణయం తీసుకున్నారో మాకు తెలియదన్నారు. కారణం ఏంటో అసలు తెలియదు.. పోలీసులు ఇన్వెస్టిగేషన్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కూకట్‌పల్లి సీఐ శోభన్ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12 గంటలకు సమాచారం అందింది.. ప్రైవేట్ హాస్పిటల్ వారు మాకు కాల్ చేసి ఇద్దరు సూసైడ్ చేసుకున్న కేస్ వచ్చిందని తెలిపారు. దీంతో మా టీమ్ తో ఆసుపత్రికి చేరుకున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు మృతి చెందారు.. కార్తీక్ బెడ్ రూమ్ లో హ్యాంగ్ చేసుకున్నాడు మంజుల పాయిజన్ తీసుకున్నట్లు ఉందని తెలిపారు. మంజుల తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాదస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇద్దరు నవ దంపతులు ఎందుకు సూసైడ్ చేసుకున్నారో కారణాలు తెలియరాలేదని అన్నారు. ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. కార్తీక్ ఇంట్లో క్లూస్ టీం తో ఆధారాల సేకరిస్తున్నాం.. సూసైడ్ నోట్ లభించలేదని సీఐ శోభన్ తెలిపారు.

# పదిలమైన ప్రతిభకు కీర్తి కిరీటం!



**అ ధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కారం**

**మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచన**

విజయవాడ,మే2 : విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేస్తున్నానని, ఈ విజయం స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి సత్కరించారు. అధికారులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలుచేయడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. గరిష్ఠంగా 595 మార్కులు రాగా.. 31 మంది విద్యార్థులు 580, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించారన్నారు. 376 మంది విద్యార్థులకు 550కు పైగా మార్కులు వచ్చాయని అదేవిధంగా 1,557 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యమైనా సాధించగలరని పేర్కొన్నారు. పదో తరగతి విజయాన్ని ఒక మొదటి మెట్టుగా భావించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. విద్యార్థుల విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని.. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలిగారని అభినందించారు. జిల్లా అభివృద్ధికి విద్యార్థులే చోదకశక్తులని పేర్కొంటూ, పోటీ ప్రపంచంలో ముందుండేందుకు లక్ష్యాలను చేరుకునే వరకు విశ్రమించకుండా పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, డిప్యూటీ డీఈవో సాంబశివరావు, సమగ్రశిక్ష ఏపీసీ రమేష్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డ్ సెక్రటరీ ఉమర్ అలీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాల కల్పన కోసమే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుదాం మంత్రి





**వెల్గటూర్, మే 02 (చట్టం):** జగిత్యాల జిల్లా ధర్మపురి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధర్మపురి రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిలుపునిచ్చారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మపురి నియోజకవర్గస్థాయి సమావేశం ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అడ్లూరి అన్నారు. ఇందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చని పథకాలను సైతం అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

గతంలో ఎన్నడులేని విధంగా నియోజకవర్గా అభివృద్ధికి కృషి చేస్తున్నమని మంత్రి తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సుమారు 450 కోట్ల అంచనాలతో ధర్మపురిలో పుష్కర ఘాట్లు ఇతర మౌలిక సదుపాయాల కోసం అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని మంత్రి తెలిపారు. తొలి విడత టైర్ వన్ ద్వారా రూ. 115 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు ధర్మపురికి డిగ్రీ కాలేజీ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ధర్మపురి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని మంత్రి సూచించారు.

గడిచిన రెండున్నర ఏళ్ల ప్రజా పాలనలో ధర్మపురి నియోజకవర్గంలోని 474 రైతులకు రైతు బీమా పథకం ద్వారా రూ. 18 కోట్ల 7లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో 1,21,851 మంది రైతులకు రూ 188 కోట్ల 48 లక్షలు అందజేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని 21, 917 మంది రైతులకు రూ.161 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన వ్యవసాయ యాంత్రీకరణను తిరిగి ప్రారంభించిన ప్రభుత్వం ధర్మపురి నియోజకవర్గాల్లోని 124 మంది రైతులకు 54 లక్షల 35 వేల విలువైన వ్యవసాయ యంత్రాలను అందజేసినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 3104 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి 139 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి వివరించారు. గృహజ్యోతి పథకంలో 49వేల 444 మంది లబ్ధిదారులకు 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. చేయూత పెన్షన్ పథకం ధర 49 వేల 299 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 97 లక్షల రూపాయలను జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో 2862 మందికి పదికోట్ల 91 లక్షలు రూపాయలు అందించినట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 15,835 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి వివరించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు పండించిన దాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో మక్కజొన్న రైతులకు మద్దతు ధర చెల్లించడానికి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు.

### ధర్మపురి టెంపుల్ మాస్టర్ ప్లాన్ అమలు..

కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి టెంపుల్ సిటీ మాస్టర్ ప్లాన్ ఫైనల్ అయినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఎందుకు సంబంధించిన డ్రాయింగ్స్ పూర్తి కావడంతో త్వరలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ధర్మపురి టెంపుల్ సిటీ మాస్టర్ ప్లాన్ పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగవైకల్యాలు రాకుండా ఇప్పటికే పరీక్షలు నిర్వహించామని జగిత్యాల జిల్లాలో ఆర్బీ ఎస్కే ద్వారా చిన్నారులకు వైద్యం అందిస్తామని అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

ధర్మపురిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాలతో చేపట్టిన స్వచ్ఛ గోదావరికి మంచి స్పందన లభిస్తుంది నాగలక్ష్మి తెలిపారు. మంత్రిగారు సలహాలు సూచనలతో ముందుకు సాగుతూ ధర్మపురి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి





- **రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
- **మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా, మే -02( చట్టం బ్యూరో) :** మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మర్రిపల్లి ప్రాజెక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో వేగం కూడా పెంచాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా అందుతున్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా అనుసంధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు...

మర్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కొనయపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు.

భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

#### నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విప్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నంది మేడారం పంపుల ద్వారా నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు, పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి రైతులకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మర్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమన్నారు.

పరిశీలనలో ఆర్డీఓ రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ఆరోపణలు అవాస్తవం



**బోయిన్ పల్లి మండలం / మే 2,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి లో ఇద్దరి మధ్య జరిగిన గొడవను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ రాజకీయం చేస్తున్నాడని ఇది సిగ్గు చేటని స్తంభం పల్లి మాజీ ఎంపీటీసీ అక్కనపల్లి ఉపేందర్ అన్నారు. బోయినపల్లి లో ఆయన మాట్లాడుతూ స్తంభం పల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి అశోక్ ను ఇదే గ్రామానికి చెందిన అక్కనపల్లి కరుణాకర్ దాడి చేసి గాయ పరచుగా కరుణాకర్ పై కేసు నమోదు కాగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ వచ్చి పరామర్శించి రాజకీయ కక్ష సాధింపు చర్యని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై ఆరోపణలు చేయడం సిగ్గు చేటని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనపై ఆరోపణలు చేయడం సరిగా దాని అన్నారు. అజయ్ పై ఆ కారణంగా కరుణాకర్ దాడి చేశాడని దీన్ని కొరకే అన్నారు. బాధితుడు అక్కనుపల్లి అశోక్ మాట్లాడుతూ కర్ణాకర్ గత నెల 17న తనపై ఆ కారణంగా దాడి చేసి గాయపరచగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందనని అట్టి రిపోర్టు లాగా ఆధారంగా కరుణాకర్ పై పోలీసులు కేసు నమోదు చేశారని దీన్ని సుంకే రవి శంకర్ రాజకీయం చేయడం సరిగా అని అన్నారు. తన దగ్గరకు వచ్చి గాయాలను చూసి మాట్లాడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి బోయిన్పల్లి సర్పంచ్ నల్లమోహన్ దుంద్రపల్లి సర్పంచ్ జంగం అంజయ్య స్తంభంపల్లి మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్ స్తంభంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రగిరి వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు ఎండి బాబు కోడం రాములు గోగురి అనంతరెడ్డి అక్కినపల్లి రమేష్ , కందాడీ కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం రెండులో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ.



**పెగడపల్లి, మే 02( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2 లో టీచర్ అంజమ్మ, ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికహార దృష్ట కోడిగుడ్లు బాలామృతాము పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మ్యాకల అంజమ్మ -మల్లయ్య ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి,పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమాజం ఆరోగ్యం పై ఉన్న చైతణ్యం స్పష్టమవుతుంది పిల్లల శారీరక మానసిక అభివృద్ధి కి ఇది ఎంతో ఉపయోగకరం తల్లి తల్లితండ్రులు పాల్గొనడం వాళ్ళ పౌష్టికహార ప్రాముఖ్యత పై అవగాహనా పెరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు లు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

### ఐపిఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్ ముఠాల ఆటకట్టు

హైదరాబాద్,మే2(ఆర్ఎన్ఎ): ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వర్టంల్గ÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొ÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## 10 ఏళ్ల తాగునీటి సమస్యకు ముగింపు.

- **సొంత ఖర్చుతో నీటి సమస్య పరిష్కరించిన కౌన్సిలర్.**
- **అంగన్వాడి, పాఠశాల పిల్లలకు దాహార్తి తీర్చిన సేవా మనసు.**
- **కాలనీవాసుల ప్రశంసలు పొందిన 16వ వార్డు కౌన్సిలర్ వల్లందాస్ ఉమా రవి**




**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు 16వ వార్డు కౌన్సిలర్ వల్లందాస్ దాస్ ఉమా రవి శాశ్వత పరిష్కారం చూపించారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానిక ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతూ వస్తుండగా, పలువురు నేతలు హామీలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.

ఈ నేపథ్యంలో కౌన్సిలర్ ఉమా రవి సమస్యను తన భుజాల మీద వేసుకుని, సొంత ఖర్చుతో నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చైతన్య నగర్
కాలనీలోని అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా, ఈ చర్యతో వారి దాహార్తి తీర్చబడింది. స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించారు. "గతంలో హామీలే వినిపించాయి, కానీ ఇప్పుడు నిజంగా సమస్య పరిష్కారం అయ్యింది" అని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను అమలు చేసేది ఎప్పుడు

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 2 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్రంలో నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాలను అమలు చేసి అర్హులైన యువతను ఎంపిక ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాల ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వము నేటి వరకు ఆ పథకాలను అమలు చేయకుండా అర్హులైన వారిని ఎంపిక చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. 2025 జూన్ రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అర్హులైన యువతను ఎంపిక చేసి స్వయం ఉపాధి కింద ఎంపిక పత్రాలను అందజేస్తాం మన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఎంపిక చేయకుండా అర్హులైన వారితో దరఖాస్తులు చేయించుకుని కాలయాపన చేయడం సిగ్గుచేటు అని ఆయన ప్రభుత్వాన్ని ఆరోపించారు. అధికారంలో రాకముందు అర్హులైన నిరుద్యోగ యువతకు 4016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వము నిమ్మకు నేరుతున్నట్టు వివరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వము నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలను భర్తీ చేయకుండా యువత హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఎంపిక కొరకు ముందస్తు ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నోటిఫికేషన్లు కొరకు ఎదురు చూస్తే నేడు నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం వల్ల వారి ఆశలు నిర్వీర్యం అవుతున్నాయని మరియు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వముకు చిత్తశుద్ధి ఉంటేతక్షణమే నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకము ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అప్పులు తీర్చుడమెలా.. అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్లే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్దిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ష బ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపాల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా, బీఆర్‌ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుగా, బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కేశవరావును పబ్లిక్ ఎఫైర్స్ సలహాదారుగా నియమించారు. మరో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని కూడా సలహాదారుగా నియమించారు. వీరంతా ఏం సలహాలు ఇస్తారు. తెలంగాణ గట్టెక్కడానికి ఏం చేస్తారన్నది ప్రశ్న. ఖజానాకు గండిపడుతుంటే కొత్తగా ఖర్చులు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుంది. దీనిని లోచించాలి. ఇలాంటి వారిని ప్రజల నెత్తిన రుద్దడం సరికాదు. ఖర్చులు తగ్గించడానికి అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించడం మంచిదేమో.

## ఫోన్ ట్యాప్ చేసిన వారే విమర్శలు చేస్తే ఎలా

### బిఆర్‌ఎస్‌కు ఎమ్మెల్యే దానం కౌంటర్

**హైదరాబాద్,మే2( :** ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఫోన్ ట్యాపం అంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన ఫోన్ ట్యాప్ వ్యవహారంపై సమాధానం చెప్పాలన్నారు. కానీ దానికి సమ్యాదనం చెప్పకుండా బురదజల్లడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. . ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. శనివారంహైదరాబాద్‌లో దానం నాగేందర్ మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజానాయకుడు.. ఆయన ప్రజల్లో ఉంటారని.. సందర్భాన్ని బట్టి బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. కవిత కలలు కనాలి కానీ కబుర్లు చెప్పొద్దని ఎద్దేవా చేశారు. సొంత తండ్రిని విమర్శించడం ఆమెకు తగదని హితవు పలికారు. తల్లిదండ్రులను గౌరవించలేని వాళ్లు ఏం మనుషులని ప్రశ్నించారు. కవిత తన ఇంటి సమస్యను బయటకు తీసుకువస్తోందని అన్నారు. ఆమె రాజకీయంగా మాట్లాడాలి కానీ సొంత తండ్రిని విమర్శించడం ఏంటి? అని మండిపడ్డారు. కేసీఆర్‌ను కవిత డీ మోరల్ చేస్తూ.. పెద్దాయనను ఇబ్బంది పెట్టడం తగదని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## అర్థరాత్ర యువకుడిపై దాడి

### ప్రాణాలు పోయేలా కొట్టి పడేసిన దుండగులు

### ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో యువకుడికి చికిత్స

వనపర్తి,మే2 : వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి దారుణ ఘటన జరిగింది. శివ (27 ) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి, ఆయన కాళ్లు, చేతులను విరగొట్టి, తల పగలగొట్టి ఇంటి ముందు పడవేశారు. ఈ సంఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు.. అర్ధరాత్రి సమయంలో కొందరు వ్యక్తులు యువకుడిని బయటకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. అనంతరం గాయాలతో ఉన్న శివను ఇంటి ముందు వదిలి వెళ్లిపోయారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే గాయపడిన యువకుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శివ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడిపై దాడికి గల కారణాలపై అన్ని కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. గ్రామంలో ఈ ఘటనతో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు త్వరగా నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఎస్సారార్ కళాశాలకు రెండు నూతన ఎఐడిపి కోర్సుల మంజూరు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 2,( చట్టం బ్యూరో) :** కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఒ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు రెండు నూతన అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఎఐడిపి) కోర్సులు మంజూరు చేయబడ్డాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. కొత్తగా బీకాం బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) మరియు బీఎస్సీ హెల్త్ కేర్ ఎఐడిపి కోర్సులు ప్రారంభం కానున్నాయి.




అదేవిధంగా, బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో "మెడికల్ ఫిజియాలజీ" అనే కొత్త సబ్జెక్టును కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఎఐడిపి కోర్సుల ద్వారా విద్యార్థులు సాధారణ డిగ్రీ విద్యతో పాటు సంబంధిత రంగాల్లో ప్రాయోగిక శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీకాం (బిఎఫ్ఎస్ఐ) కోర్సు ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. అలాగే బీఎస్సీ హెల్త్ కేర్ కోర్సు ద్వారా ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రాథమిక మరియు ప్రాయోగిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించబడుతుంది. ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, చదువు పూర్తయ్యే సరికి ఉపాధి అవకాశాలను పొందేందుకు దోహదపడతాయని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ఆధునిక సదుపాయాల ద్వారా నాణ్యమైన విద్య అందించబడుతున్నదని ప్రిన్సిపాల్ వివరించారు. ఇంకా, ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పలు కోర్సుల్లో సీట్ల పెంపు కూడా చేపట్టినట్లు తెలిపారు. బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో 300 సీట్లకు అదనంగా 60 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 300 సీట్లకు అదనంగా 60 సీట్లు, బీఏ (సిబిసిఎస్) ఇంగ్లీష్ మీడియంలో 180 సీట్లకు అదనంగా 60 సీట్లు, మరియు బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌లో 360 సీట్లకు అదనంగా 60 సీట్లు పెంచినట్లు పేర్కొన్నారు. దీంతో కళాశాలలో మొత్తం సీట్లు 1980కు పెరిగినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, దోస్త్ వెబ్ ఆప్షన్ల ద్వారా ఎస్సారార్ కళాశాలను ఎంపిక చేసుకొని ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి ఎ. శ్రీదేవసేన, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పి.బాల భాస్కర్ మరియు కళాశాల విద్య జేఏసీ చైర్మన్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి గార్లకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్నదని, మే 7 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, మే 8 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ ఉంటుందని, మే 14న సీట్ల కేటాయింపు జరుగుతుందని, మే 15 నుంచి 23 వరకు విద్యార్థులు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు పి. నితిన్, టి. రాజయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత




**హైదరాబాద్,మే2 :** తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు. ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చవుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

# సిరిసిల్ల వాసుల మృతిపై కెటిఆర్ సంతాపం

## ఉస్మానియా మార్చురీ వద్ద మృతులకు నివాళి


హైదరాబాద్,మే2(ఆర్ఎన్ఎ): శంషాబాద్ వద్ద ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరుగురు సిరిసిల్ల వాసుల పార్థివ దేహాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళు లర్పించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీ వద్ద ఆయన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్‌కు చెందిన



బొల్లి శివకుమార్ (40), బొల్లి లాస్య (35) దంపతులకు కూతురు రిషిక (8) ఉన్నారు. వీరు హైదరాబాద్ సనత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, లాస్య సివిల్‌సప్లై శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో సిరిసిల్లలో ఉంటున్న శివకుమార్ సోదరి కోడం తేజశ్రీ (శ్వేత) (36), భర్త శ్రీనివాస్ (41), పిల్లలు కృష్ణచంద్ర (14), మాధవ్ (11)తో కలిసి గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. శుక్రవారం రెండు కుటుంబాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరిలో దైవదర్శనానికి వెళ్లాయి. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 4 గంటల ప్రాంతంలో శంషాబాద్ ఓఆర్ఆర్‌పై 16వ ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు అతివేగంగా ఢీకొన్నది. దీంతో కారు లారీలో ఇరుక్కొని నుజ్జునుజ్జయింది. అక్కడికక్కడే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద వెలికితీశారు. ప్రమాదంలో శివకుమార్, లాస్య, శ్రీనివాస్, చిన్నారులు రిషిక, కృష్ణచంద్ర, మాధవ్ మృత్యువాతపడ్డారు. కోడం తేజశ్రీ(శ్వేత) చావు బతుకుల్లో ఉండగా హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం కిమ్స్‌కు తరలించారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ సోదరుడు బొల్లి రాజు కొడుకు, కోడలు, అల్లుడి కుటుంబాలు మృత్యువాతపడటంతో తీవ్ర విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న శంషాబాద్ డీసీపీ యోగేశ్‌గౌతం ఘటనాస్థలానికి చేరుకున్నారు. డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి అలసిపోయి రెప్పవాల్చడంతో వేగంగా వెళ్లి కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉంటుందని డీసీపీ వెల్లడించారు. దర్యాప్తులో ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. సూర్యాపేట నుంచి నూకల లోడ్‌తో నంద్యాలకు వెళ్తుండగా లారీపై ఉన్న తాడిపత్రి సరిగాలేకపోవడంతో, సరిచేసేందుకు పక్కకు ఆపుకొన్నట్టు డ్రైవర్ శ్రీనివాస్ తెలిపారు. తాను డ్రైవింగ్ సీట్‌లోనే ఉన్నానని, క్లీనర్ లారీపైకి ఎక్కి తాడిపత్రి సరిచేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు.. లారీని ఢీకొట్టిందని వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ చిలువేరు

### వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మయ్య గౌడ్



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామం చంద్రుతండాకు చెందిన బానోత్ కైక- బిక్ష(లేటు) ల కుమారుడు గణేష్ వివాహం వధువు స్రవంతితో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ అశోక్ నాయక్,లకావత్ మనోజ్ కుమార్,మాలోత్ భాస్కర్,భానోత్ రాజు, గూగుల్ లింగా,భూక్య భాస్కర్, చంద్రుతండా యువత తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

### మరోమారు మెలిక పెట్టిన ట్రంప్

వాషింగ్టన్,మే2(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ శాంతి చర్చల విషయంలో మాత్రం పూర్తి స్పష్టత రావడం లేదు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం విషయంలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాకిస్థాన్ ద్వారా ఇరాన్ పంపించిన ప్రతిపాదన తనకు నచ్చలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఇరాన్ ప్రతిపాదన అంగీకరించదగిన స్థాయిలో లేదు. ఒప్పందం సాధ్యమవుతుందో లేదో చెప్పడం కష్టం' అని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు.

# 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులను ప్రారంభించాం





- అందోల్ లో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు
- జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను అందజేస్తున్నాం
- మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోలుమండల్ ప్రతినిధి, (చట్టం )న్యూస్ :** అందోలు నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అందోల్ - జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, సమగ్ర వైద్య సేవలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని చెప్పారు.
అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా, ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో పావలా వడ్డీ పథకం, అనంతరం వడ్డీ లేని రుణాల పథకాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు వంటి వనరులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం, అవసరమైన అన్ని సౌకర్యాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.
అందోల్ ప్రాంతంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్‌గా) అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.
అలాగే సింగూర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులు మొదలయ్యాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికార్నిలు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళాల భద్రతకు 24/7 ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించిన షీ టీం






**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా ఎస్పి డా. పి. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ షీ టీం కేసముద్రం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా షీ టీం మహిళల భద్రత గురించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. . ఉప్పరపల్లి గ్రామం. బిచ్చ తండా. సప్పిడి గుట్ట తండా(అమీనాపురం) గ్రామాల యందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న మహిళా కూలీల భద్రతను దృష్టిలో ఉంచుకుని షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించారు ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ
బహిరంగ ప్రదేశాలలో మహిళల భద్రత, అలాగే పని ప్రదేశాలలో జరిగే దోపిడీ, వేధింపులు, మోసపూరిత చర్యల గురించి వివరించారు.
షీ టీం ఎస్సై మహిళలకు వ్యక్తిగత భద్రతా చర్యలు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, మరియు పోలీస్ సహాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళలు తమ హక్కులను తెలుసుకొని, ఎటువంటి వేధింపులు ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 100/112, మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935 మరియు ఇతర అత్యవసర సేవలు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్1930 గురించి వివరాలు తెలియజేశారు. గ్రామ స్థాయిలో సమిష్టి సహకారంతో భద్రతా వాతావరణాన్ని సృష్టించుకోవాలని, మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, వార్డు సభ్యులు మరియు 550 మంది వర్కర్స్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం నందు షీ టీం ఏఎస్ఐ సుధాకర్ అరుణ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

97వ వార్డు చిన్న ముసిడివాడ అలివేలు మంగమ్మ గుడి ఎదురుగుండా... అక్రమ అదనపు అంతస్తు నిర్మాణం చేయడానికి... మధ్యవర్తి లక్షల్లో మంతనాలు చేసి... విలేకరుల హోరత బట్టి రేటు నిర్ణయించి... డబ్బులు పంచడమే కాకుండా.. విలేకరుల పేరుతో లక్షలు వసూలు చేసినట్టు... అంతేకాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా వాటా మట్టి చెప్పినట్టు... అందువల్లే ఆ నిర్మాణం వైపు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చూడట్లేదు అంటూ... అక్రమ నిర్మాణాలు జరగడానికి కారణమైన అధికారులపై ఏసీబీ నిఘ ఉన్నందువలన ట్రాన్స్ఫర్లు కూడా చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారే తప్ప... అక్రమ నిర్మాణాలు ఆపడంలో ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని.... ప్రభుత్వ జీతాలు సరిపోక అడ్డదారుల్లో లక్షల్లో లంచాలు తీసుకున్నట్టుగా ఈ బిల్డింగ్ సాక్ష్యంగా మిగులుతుంది... పై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు... అవినీతి అధికారులపై కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు...



# పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవలు.

**రోడ్డు వర్కర్లకు పాదాచార్లకు కూల్ డ్రింక్స్ పంపిణీ,**



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అధిక ఎండ వేడిలో పనిచేస్తూ పాదాచారులుగా అటు ఇటు వెళ్తున్న ప్రజలకు ప్రయాణికులకు ముఖ్యంగా రోడ్డు వర్క్ చేస్తున్న ప్రజలకు కార్మికులకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కూల్ డ్రింక్స్, వాటర్, పంపిణీ చేయడం జరిగింది ఎండ వేడిమిలో చల్లని పానీ గొంతులో దిగుతుండగా ప్రజలు వీరిని ఆశీర్వదించారు, ద వే ఆఫ్ సాల్యూవేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినట్టు ఆయా సంస్థ అధ్యక్షులు కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు తెలిపారు. దేవుడి ఆశీర్వాదాలు ప్రజల దీవెనలు ఉంటే రాబోయే దినాల్లో దేశమంతా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఆశ ఉందని అందుకు ప్రజల దీవెన దేవుని కృప మాకు కావాలని ఈ కార్యక్రమాన్న ఈ విధంగా ప్రజల మధ్య సేవ సహాయ కార్యక్రమాల చేయడం ద్వారా ఇతరులకు సహాయపడాలని ఆదర్శంగా ఉండాలని ముఖ్యంగా యువతకు పిలుపునిచ్చారు,, యువత తమ ప్రతి కాలనీలో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని పాదాచార్లకు ప్రజలకు సహాయం అందించాలని వారు కోరారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణి.



**పెగడపల్లి, మే 02 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో పాలకవర్గం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల మల్లయ్య,వార్డ్ మెంబర్ కూన కుమార్, గౌడ నవీన్, సెక్రటరీ మంజుల, ఎండి రజాక్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది కుమార్, రాజయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల విస్తృత తనిఖీలు



**కొడిమ్యాల, మే 2 (చట్టం) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మార్గదర్శకాల మేరకు జగిత్యాల జిల్లా బాంబ్ డిటెక్షన్, డాగ్ స్క్వాడ్ బృందం శనివారం కొడిమ్యాల గ్రామాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా స్థానిక పోలీసులతో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బాంబ్ డిటెక్షన్ టీమ్‌తో పాటు గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల గుర్తింపులో నైపుణ్యం కలిగిన డాగ్ స్క్వాడ్ ను వినియోగించడం జరిగిందని తెలిపారు. ప్రజాభద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువతలో మత్తు పదార్థాల వ్యసనం, వాటి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం ఈ తనిఖీల ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడం, నేరాలను ముందుగానే అరికట్టడం లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. గంజాయి వంటి నిషేధిత పదార్థాలను పూర్తిగా బహిష్కరించి, వాటి వినియోగం లేదా సరఫరా గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆరోగ్యకరమైన, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకు సూచించారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్ కాశెట్టి వీరేశం.



**పెగడపల్లి, మే 02( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని లింగాపూర్ సర్పంచ్ కాశేటి వీరేశం, మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి కి అత్యవసరంగా బ్లడ్ అవసరం అని తెలిసిన వెంటనే వెళ్లి 11వసారి రక్తదానం చేసిన సర్పంచ్ కాశెట్టి వీరేశం,ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వ్యక్తి కుటుంబ సభ్యులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరి కొనుగోలు కేంద్రంను సందర్శించిన కలెక్టర్


**కొడిమ్యాల, మే 2(చట్టం) :** మండలంలోని గంగారాం తండా ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించి పరిశీలించారు. కేంద్రంకు వచ్చిన ధాన్యం, మాచ్యూర్, ఇబ్బందులు తదితర వివరాలను సెంటర్ ఇన్చార్జ్ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో నరేష్ సర్పంచ్ వినోద్ నాయక్, ఉపసర్పంచ్ ప్రకాష్, ఏపీఎం మల్లేశం, సిసి వీరకుమార్, సిఏ రాజేశ్వరి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రైతులు, తదితరులు ఉన్నారు.



## చట్టం సాహితీ లోకం
95814 19999

.............................

### శ్రమయేవ జయతే




ఎండనక, వాననక
పగలనక రేయనక
విత్తుజల్లి పంటపండించి
మన కడుపు నింపి
దళారీల చేతిలో మోసపోయి
పంటకు గిట్టుబాటు ధరరాక
అర్థాకలితో ఆలుబిడ్డలను
పోషించలేక ఆత్మ హత్యలకు పాటుపడుతున్న
ఓ రైతన్న భయపడకు
నీ పంటను నీవే అమ్ముకునే వీలు
శ్రమకు తగ్గఫలితం వస్తున్నాది
రైతే రాజన్న మహాత్ముని కల నెరవేరబోతోంది

పొగలు చిమ్మే విషవాయువుల పరిశ్రమలలో
పనిచేస్తున్న కార్మిక సోదరులారా
మీ అవసరాలను ఆరోగ్యాన్ని కాపాడే
శ్రమదోపిడి గాకుండా చట్టాలున్నాయి
కృషితో నాస్తి దుర్భిక్షం అన్నది నెరవేరబోతోంది.

జగతిన ప్రతిమనిషి శ్రామికుడే
మాతృమూర్తి నీ ఉన్నతికి
తాను తిన్నా తినకపోయినా పెంచి పెద్దచేసిన పరదేవత.
కఠినంగా ఉన్నా చింకి బట్టలు వేసుకు
తనకన్నా సంతానం ఉన్నతులు గా ఎదగాలని
పగలు రేయి శ్రమించిన
శ్రామికుడు పితృదేవుడు
పరమేశ్వర స్వరూపమే
శ్రమయేవజయతే అన్నది
అక్షర సత్యం....!!

కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం



చట్టం సాహితీ లోకం
95814 19999

### శ్రామికుల దినము



పరిశ్రమకై స్వేదమును చిందించెడి కార్మిక జనము,
వారి కష్టాల గుర్తింపుకై ప్రపంచ కార్మిక దినము!

యంత్ర భూతముల కోరలను తోమెడి కార్మికులు,
యమయాతనలు పడుచుండి భూములను దున్నెడి కర్షకులు!

కర్షక, కార్మిక వీరులకు విలువ నిచ్చెడి మే దినము,
కమ్మరి, కుమ్మరి, కంసాలి మొదలగు వారికి సుదినము!

దేశ సరిహద్దులను రక్షించెడి వీర సైనికులు,
దేశ ప్రగతి కొరకు కష్టించెడి అన్నదాతలైన సైరికులు!

అన్ని వృత్తు లందున శ్రమించెడి సంఘసేవకులు,
అద్భుత సమాజమునకై ప్రయత్నించెడి నాయకులు!

మరువుగా మారు ప్రాంతముకై శ్రమించెడి జనులు,
కరువు నాపుటకై తరువుల నాటెడి సుజనులు!

పిల్లల అభివృద్ధికై చదువులు బోధించెడి గురువులు,
ప్రీతితో తమ బాధ్యతలను నిర్వహించెడి ఉద్యోగులు!

అవని లోనే వీరు గాదే శ్రేష్ఠులు,
అందరికి శ్రామిక దిన హృదయపూర్వక అభినందనలు!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై

చట్టం సాహితీ లోకం
95814 19999

### ఆరె కటికలం




మాంసం ను అమ్మి కటికోళ్ళమయ్యాం
సారాలను అమ్మి సారోలమయ్యాం
సూర్యున్ని మొక్కి
సూర్య వంశీలమయ్యాం
కలాల్ అన్న మరాఠీ అన్న ఏ పేర్లతో పిలిచిన పలికాం
సారాలను గౌడ్ లు ఆక్రమించిన మనోడే అన్న ఉదారంగా మద్దతు తెలిపాం
మాంసం ను మాల మాదిగ గొల్ల కురుమ నాయక్,సాహెబ్ లు
ఎవరు విక్రయించిన
గమ్మునే ఉన్నాం
జెండాలు కట్టినం
బ్యానర్లు పెట్టినం
స్టేజీ ల దగ్గరనే ఉన్నం
జేజే లంటూ నినాదాలతో హోరెత్తించినం
భుజం మీద చెయ్యి వేసి పేరు పెట్టి పిలవగానే మనమే
నాయకులమైపోయినంత సంబరంతో మురిసి తడిసి ముద్దయ్యాం
మన జనాభా డెబ్భై వేలు ఎనభై వేలంటూ
రాజ్యాధికారం అందకుండా చేసిన వారి కుట్రలను మోసాలను అర్థం చేసుకోలేకపోయాం
ఇంజనీర్లు డాక్టర్లు టీచర్స్ ప్రొఫెసర్లు
ప్రతిరంగంలో మన వాళ్ళు ఉన్న
ఎంత ప్రతిభ ఉన్నా
గుర్తింపు ఏది ?
ధర్మవ్యాధుని సంతతికి చెందిన
ధర్మానికి దూరమయ్యాం
రాజ్యాధికారమే ఏకైక పరిష్కారం
రాజ్యాధికారం ద్వారానే మన గుర్తింపు మర్యాద
రాజ్యాధికారం కోసం
ఆరె కటిక ల సత్తాను చాటుదాం !

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
మీడియా కార్యదర్శి,
తెలంగాణ ఆరె కటిక ట్రస్ట్, ప్రధాన కార్యదర్శి, అఖిల భారత ఖటిక్ ఫెడరేషన్
తెలంగాణ రాష్ట్రం,
హైదరాబాద్.

చట్టం సాహితీ లోకం
95814 19999

### ఈ జీవితాన్ని ప్రేమించు..జీవితం అందమైనది

(Love this Life..Life is Beautiful)



నీ జీవితాన్ని ప్రేమించు
జీవితం అందమైనది.
ఆ ఆనందాన్ని..ఆస్వాదించు
నీ జీవితం రంగుల మయమౌతుంది.

జీవితం.. ఒకే ఒక్క సారి తగిలే
లాటరీ లాంటిది. తిరిగి మానవ జన్మ
లభిస్తుందో ..లేదో..తెలియదు.
అలాంటి.. జీవితాన్ని ప్రేమించాలి.

జీవితం లోని అందాల్ని..
ఆనంద మకరందాల్ని అనుభవించాలి
ఆస్వాదించాలి..ప్రకృతి ని
ప్రేమించాలి.ఇతరులచే ప్రేమించబడాలి.

ఎన్నెన్నో అందాలు..ఎన్నెన్నో అద్భుతాలు
చిత్ర విచిత్ర అనుభూతులు..
విచిత్రమైన మనుషులు.. వింతైన
మనస్తత్వాలు..తీయని అనుభూతులు.
ప్రేమించే..ప్రతి హృదయానికీ
ఒక్కో అనుభూతి, ఒక్కో కథా
ఉంటుంది. చూడగలిగిన మనస్సు ఉంటే
ప్రతి కథా కావ్యమే అవుతుంది.


అరుదైన ఈ జీవితాన్ని.. అందంగా
మలచుకొంటే..మన చుట్టూ రంగుల
పొదరిల్లే. సప్త వర్ణాల ఇద్ర చాపమే.
" జీవితం అరుదైనదే కాదు.అందమైంది కూడా "

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం
95814 19999


అంశం : చిత్రకవిత

### ఓ అనామిక తమ్ముడు,,,,,!!???!!



తోడు నీడ గూడు లేని అబల ఆమె
తన తమ్ముని ఇంట్లోనే ఆశ్రయం ఉంటోంది
కూలీనాలి చేసి పొట్ట గడుపుకుంటోంది
కూలీచేస్తే వచ్చిన పైసలలో కొన్ని పొదుపు సంఘాల్లో బ్యాంకులో జమచేస్తోంది,,,,,,,,
ఆ రాత్రి ఆకాశం నిండా మేఘాలు అమ్మా అంటూ ఉరుములు మెరుపులతో దద్దరిల్లుతోంది,,,,,,
ఆ అబల అమ్మా అమ్మా అంటూ మూలుగుతోంది,,,,,
తమ్ముడు అతని భార్య పిల్లలు ఆమె చుట్టూచేరి శోకాలు పెడుతున్నారు,,,,,,,,
ఆమె కొనఊపిరిలో తను కూడబెట్టిన పైసలు బ్యాంకులో పదహారు వేలు వేశానని చెప్పి కన్నుమూసింది,,,,,,,,
కటిక దారిద్ర్యంలో తమ్ముడు స్మశానంలో పూడ్చిపెట్టి అంత్యక్రియలు చేశాడు,,,,,,,
లోకం పోకడ ఏమాత్రం తెలియని దారిద్ర్య జీవితం,,,,,,
అక్షరాలు కాదుగద కారం మెతుకులు తినే అభాగ్యుడు,,,,,
ఆ ఊరిలో ఉన్న బ్యాంకు కెళ్ళి మా అక్క చనిపోయింది సర్,,,,,అయితే,,,అవతలి నుండి,,,,
ఆమె ఈ బ్యాంకులో పదహారు వేలు దాచుకుందట ఆమెకు నేను తప్ప ఎవరూ లేరు. ఆ పైసలు ఇప్పించండి సర్,,,,,,
ఆమె పేరు,,,అవతలి వైపునుండి,,,,,
అనామిక ఆతృతగా మా అక్క పేరు అనామిక సమాధానమిచ్చాడు,,,,,,,,
మీ అక్క చనిపోయినట్లు రుజువేమిటి ? చచ్చినట్లు ఎం ఆర్ వో ఆఫీసులో డెత్ సర్టిఫికేట్ వారి సంతకంతో ఇస్తారు తీసుకురా,,,,,,,,
అతనికి నేను ఎక్కడికని పోదును నా ముఖానికి ఎవరిస్తారు సచ్చిపోయిన సర్టిఫికెట్ ఆలోచిస్తూ తన గుడిసె కెళ్ళాడు,,,,,,,
పొద్దుపొడవగానే గుణపంతో స్మశానం చేరుకున్నాడు,,,,,,,
పూడ్చిపెట్టిన తన అక్క శవాన్ని బుజానేసుకుని బ్యాంకు దగ్గరికి వెళ్ళాడు, ఈమె మా అక్క అని చూపించి పైసలు తీసుకోవడానికి,,,,,,,
అందరూ ఆశ్చర్యంతో ఏయ్ పిచ్చోడ ఏం మాయరోగం పట్టిందిరా తింగరోడ అంటూ అతనిని బాదుకుంటూ పోలీసులు అరెస్టు చేశారు,,,,,
విషయం తెలుసుకుని విరగబడి నవ్వుతూ మేమిప్పిస్తాంలే నీ డబ్బులు,,,,, ఇక ఇంటికిపో,,,,,!!
అతను తన అక్క శవాన్ని మోసుకుంటూ వెళుతుంటే విరగబడి నవ్వుతున్నారు,,,,,,,,
ఈ దేశంలో దరిద్రుడి దీనగాథ ఇదండీ,,,,,!!???!!

అపరాజిత్
సూర్యాపేట



చట్టం సాహితీ లోకం
95814 19999

### మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు



భారతీయుల్లో స్వాతంత్ర స్ఫూర్తిని
దీప్తిని రగిలించిన విప్లవ సింహం
అల్లూరి సీతారామరాజు/
అల్లూరి పేరు వింటే తెలుగువారి హృదయాలలో
దేశభక్తి పొంగుతుంది
విప్లవ శక్తి సూర్యునిలా ఉదయిస్తుంది/
మన్యం వీరుడు గా తెలుగు ప్రజల హృదయాల్లో
నిలిచిన విప్లవ వీరుడు/
మన్యం ప్రజల కష్టాలు చూసి వారిలో
స్వాతంత్ర విప్లవ బీజాలు నాటిన
మన్యం వీర సింహం అల్లూరి/
మూడు సంవత్సరాలు బ్రిటిష్ దోరలకునిద్రలేకుండా చేసి ముప్పు తిప్పలు పెట్టిన యోధుడు/
మన్యం ప్రజల హక్కుల కోసం బ్రిటిష్ దోరలను ఎదిరించిన విప్లవ వీరుడు/
భారత స్వాతంత్ర్య చరిత్రలో
ఒక మహోజ్వల శక్తిగా విప్లవ అగ్నిగా ఎదిగిన అల్లూరి సాయుధ పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందని సాయిధ పోరాటం ద్వారానే స్వాతంత్రం వస్తుందని నమ్మి ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి/
చిన్నవయసులోనే అమాయకులైన మన్యం ప్రజల హృదయాలను తెలుసుకున్న మహాయోధుడు/
మన్యానికి వెలుగు తీసుకురావాలనే లక్ష్యంతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొట్టాడు/
చింతపల్లి రాజవొమ్మంగి వంటి పోలీస్ స్టేషన్ దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకుని బ్రిటిష్ వారితో పోరాటం చేసిన మహా యోధుడు అల్లూరి సీతారామరాజు/
బ్రిటిష్ అధికారుల కు భయం అంటే ఏమిటో చూపించిన విప్లవశక్తి అల్లూరు/
క్షణక్షణం బ్రిటిష్ వారి గుండెల్లో
దిండిమలు మోగించిన మహాశక్తి
ప్రజాశక్తి/
బ్రిటిష్ ప్రభుత్వాన్నిగజలాడించిన తెలుగు విప్లవ వీరుడు సీతారామరాజు
దమ్ముంటే కాల్చుమని గుండెను చూపించిన మహావీరుడు అల్లూరి/
నమ్ముకున్న మన్యం ప్రజల కోసం వారిపై బ్రిటిషు వారు చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టడం కోసం గిరిజను లైన మన్యం ప్రజలలో ఐక్యతను సాధించి
పోరాడిన మన్యం వీరుడు అగ్గి బరాటా అల్లూరి/
జనం గుండెల్లో నేటికి నిలిచి ఉన్నావు
ఈ పోరాట స్ఫూర్తి యువత గుండెల్లో ఇంకా స్పందిస్తూనే ఉంది
సీతారామరాజు వ్యక్తి కాదు సమూహశక్తి విప్లవ శక్తి/
నేటికీ జనం
పూజలు అందుకుంటున్నావూ రాజా అల్లూరి సీతారామరాజా
నీకు జోహార్లు జోహార్లు


(7..5..2026 న విప్లవ సింహం, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 102 వ వర్ధంతి సందర్భంగా రచించిన కవిత)

నడక కవి అక్షర ప్రవీణ
నల్లా నరసింహామూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి
అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



చట్టం సాహితీ లోకం
95814 19999

### నిజమైన శ్రామిక వీరుడు!




తమ పనిని కర్తవ్యంగా భావించి
సమాజానికి సేవ చేసే వారు
పని చిన్నదా పెద్దదా అన్న తేడా
లేకుండా
నిజాయితీగా కష్టపడే వారు
అంతా....శ్రామిక వీరులే!

ఎలాంటి పని అయినా
గౌరవంగా చేసే వారు
అంకితభావంతో పనిచేసే
వివిధ శాఖల ఉద్యోగులు
అంతా....శ్రామిక వీరులే!

సేవా రంగంలో ఉన్నవారు
తమ నైపుణ్యంతో సమాజానికి
అవసరమైన వస్తువులు
తయారు చేసే వారు
అంతా....శ్రామిక వీరులే!

పొలాల్లో నిత్యం కష్టపడి
ఆహారం ఉత్పత్తి చేసే రైతులు
నిర్మాణ పనులు చేసే
అసంఘటిత కార్మికులు
అంతా....శ్రామిక వీరులే!

కష్టపడే స్వభావం
నిజాయితీ, బాధ్యత
తన శ్రమతో జీవిస్తూ,
సమాజానికి మేలు చేసే
ప్రతి వ్యక్తి ఒక "శ్రామిక వీరుడే"!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



చట్టం సాహితీ లోకం
95814 19999

### నవ్వు



నవ్వు ఒక యోగం
నవ్వక పోవడం నిజంగా ఒక రోగం
నవ్వు ఒక పువ్వు లాంటిది
బోసి నవ్వు పాపాయిలది
వయసు తో సంబంధం లేనిది నవ్వు
కడుపారా నవ్వాలి కల కాలం నవ్వాలి నవ్వు
ముఖం మీద కనిపిస్తుంది
నవ్వు ఆనందాన్ని కలిగిస్తుంది జోకర్ నవ్విస్తాడు జనం నవ్వు పంచుకుంటారు
సందర్భం బట్టి నవ్వు సంకోచం లేకుండా
నవ్వు ఆరోగ్యం మరియు సంతోషం నవ్వు
నిజంగా ఒక నవ్వు
కళ్ళల్లో నీళ్ళు వచ్చేలా నవ్వు క్లబ్బులో నవ్వు
పబ్బుల్లో నవ్వు నవ్వు నలుగురినీ నవ్వించు
...

డి చాంద్ బాషా
రచయిత, కర్నూలు

# చట్టం సాహితీ లోకం

95814 19999



## నవ్వుతూ బ్రతకాలిరా

(మే3 ప్రపంచ నవ్వుల
దినోత్సవం సందర్భంగా)

మన చిరునవ్వు
రెండు మనసులను
కలిపే వారధి

అపరిచితుల మధ్య
అడ్డుగోడలు కూల్చి
ఆత్మీయతను పంచే
అద్భుత స్థానం నవ్వు

కోపాన్ని తగ్గించి
మనో శాంతిని చేకూర్చే
సాధనం నవ్వు
చిలిపి నవ్వుతో ఒత్తిడి
కరిగి పోతుంది

మనసులో బాధల
బారం తగ్గిపోతుంది
వ్యాధినిరోధక శక్తిని
ఆయుస్సు పెంచే
ఆరోగ్య ప్రదాయిని
నవ్వు

నవ్వడం ఒక భోగం
నవ్వించడం ఒక యోగం
నవ్వక పోవడం ఒక రోగం
పైసా ఖర్చులేని పరమ
ఔషధం నవ్వు
నవ్వుగుండె నిండా
సంతోషాన్ని నింపుతుంది

ఆత్మీయతను పెంచి
మమకారాన్ని పంచి
మానవీయతను
చాటుతుంది

చిరు నవ్వు శత్రువును
కూడా మిత్రునిగా
మార్చే సాధనం

కంటి నిండా కలతలున్న
మెదడు నిండా ఆలోచనలున్నా
ఒక్క చిరునవ్వు చిందించి చూడు
నీలోని ఆందోళనలు కరిగిపోతాయి

నవ్వే ఒక మందు
చింతలను పక్కన బెట్టు
చిరునవ్వును తోడుచేసుకో

నవ్వుతో పలు సమస్యలు
పరిష్కారమై ప్రగతి
మూడు పువ్వులు అరవై
కాయలుగా వర్ధిల్లుతుంది

నవ్వే నా కున్నది
నవ్వే నా పెన్నిధి
నవ్వే నా సన్నిధి
నవ్వే నా జీవితం
నవ్వే నా శాశ్వతం

నవ్వు ను పెంచుదాం
నవ్వును పంచుదాం
నవ్వుతూ జీవిద్దాం
నవ్వుదాం నవ్విద్దాం

అహంకారాన్ని పక్కనబెట్టి
నవ్వితేలోకం నీ చుట్టమైతది
నవ్వులే పువ్వులై
నలుగురితో నవ్వుతూ
సాగిపోతే జీవితం
వేడుకగా సాగుతుంది

నవ్వుతూ బ్రతకాలిరా
నవ్వుతూ నడవాలిరా
నవ్వుతూ ఆడుతూ
పాడుతూ పనిచేస్తే
అలుపు సొలుపు ఉండదు
నవ్వుకు నీవు చిరునామైతే
నీ జీవితం ధన్యమౌతుంది
నవ్వే నీ జీవన శైలిలో
భాగం కావాలి
నవ్వడం యోగం
నవ్వక పోవడం రోగం

నవ్వులతో నవ్వుల లోకం
అవతరించేను ఆందోళనలు
అంతమైఆనందం వెల్లివిరిసేను

కుంగుబాటు కుదేలై
కులాసా సందడిలో
నవ్వుతో ఉత్సాహం
ఉల్లాసం ఉప్పొంగేను

మనోల్లాసం ఉరకలు వేసి
ఆరోగ్యం వశమయ్యేను

మనసు విప్పి నవ్వితే చాలు
సగం రోగాలు మాయం
నిత్యం నవ్వుతూ నవ్వులను
పంచుతుంటే జీవితం
ఆనంధమయం
ఆరోగ్యమయమౌతుంది
మానసిక ఆరోగ్యం
మెరుగుపడుతుంది

నవ్వుల పువ్వుల తోటలో
శాంతి సౌభాగ్యం సిద్ధించేను

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
రచయిత కాలమిస్ట్
తెలంగాణ వికాస వేదిక
కరీంనగర్
9440245771

# చట్టం చిత్రం

# ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు

### టాలెంట్‌ను ప్రోత్సహిచే విధంగా మార్పులు

ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ంఈజీటιపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.



# ఫ్యాన్స్ నుంచి డబ్బులు గుంజడం సరికాదు

### దర్శకుడు రవిబాబు సంచలన కామెంట్స్

వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ . ఈ చిత్రం మే 8న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.




# వారణాసి కోసం జర్మనీలో మహేశ్‌బాబు



రాజమౌళి – మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న 'వారణాసి' కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం మహేశ్ బాబు జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ లో ఉన్నారు. అక్కడ ఆయన ఫిట్‌నెస్, వెల్‌నెస్ నిపుణులు డాక్టర్ హ్యారీ కోనిగ్ పర్యవేక్షణలో కఠినమైన శిక్షణ పొందుతున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను మహేశ్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ట్రెక్కింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ వారణాసి కోసం సిద్ధమవుతున్నట్లు క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ ప్రేక్షకులను ఆకర్షించడమే లక్ష్యంగా రాజమౌళి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతోపాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాలతో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది.

# పృథ్వీరాజన్ సుకుమారన్...ఐ నోబడీ




మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఐ, నోబడీ.. 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.

# జూన్ 26న లెనిన్ విడుదల

'ఏజెంట్'వంటి డిజాస్టర్ తర్వాత 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాడు అఖిల్ అక్కినేని. ఇటీవల ఈ చిత్రం గురించి కింగ్ నాగార్జున పాజిటివ్‌గా స్పందించడంతో.. అక్కినేని అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఇది అఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రమవుతుందని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. అయితే లెనిన్ సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ఇప్పుడు తెరపడింది. లెనిన్ వాయిదా పడుతందనే వార్తలు వచ్చినప్పటికీ.. తాజాగా పరిస్థితులు అనుకూలించాయి. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాను జూన్ 4న విడుదల చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో ఎలాంటి పోటీ లేకుండా జూన్ 26న 'లెనిన్' సోలోగా బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు మార్గం సుగమమైంది. ఇతర పెద్ద సినిమాల పోటీ లేకపోవడం లెనిన్‌కు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




# 94 ఏళ్ల వయసులు సింగీతం మెగాఫోన్

### సింగ్ గీతం మూవీతో మళ్లీ సత్తా చాటేందుకు రెడీ




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.




# లక్నోలో అన్యాయం జరిగింది.. ముంబైలో అవకాశం వచ్చింది..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కక బెంచ్‌కే పరిమితమైన అర్జున్, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరో లీగ్‌లోకి అడుగుపెడుతున్నారు. ముంబై టీ20 లీగ్ ఆడేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్జున్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ట్రేడింగ్ విండోలో భాగంగా ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి అర్జున్ టెండూల్కర్ మారారు. అయితే లక్నో మేనేజ్‌మెంట్ ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో అర్జున్‌ను తుది జట్టులోకి తీసుకోలేదు. నెట్ ప్రాక్టీస్‌కే పరిమితమవుతున్న అర్జున్, తన టాలెంట్ నిరూపించుకునేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ తరుణంలో టీ20 ముంబై లీగ్ నాల్గవ సీజన్ అర్జున్ కెరీర్‌కు కీలకం కానుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఏ ఆటగాడైనా 12 నెలల కాలంలో కేవలం ఒకే ఒక గుర్తింపు పొందిన రాష్ట్ర లీగ్‌లో పాల్గొనాలి (ఐపీఎల్ మినహా). అర్జున్ టెండూల్కర్ గతేడాది కాలంలో ఇతర రాష్ట్రాల టీ20 లీగ్‌లలో ఆడలేదు కాబట్టి, ముంబై లీగ్‌లో ఆడేందుకు అతనికి అర్హత లభించింది. వాస్తవానికి అర్జున్ ప్రస్తుతం గోవా తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, గతంలో ముంబై జట్టుకే ప్రాతినిధ్యం వహించినందున ఈ లీగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చారు. ముంబై టీ20 లీగ్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మే 2వ తేదీన జరగనుంది. పురుషుల, మహిళల విభాగాలకు వేర్వేరుగా నిర్వహించే ఈ వేలంలో అర్జున్ టెండూల్కర్ పేరును చేర్చాలని బీసీసీఐ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ నెల మొదటి 15 రోజుల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ ప్రారంభం కానుండటం అర్జున్ వంటి యంగ్ ప్లేయర్లకు మంచి ప్రాక్టీస్, అవకాశంగా మారుతుంది. అర్జున్ టెండూల్కర్ ఇటీవల రంజీ ట్రోఫీలో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణిస్తున్నారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గానే కాకుండా, అవసరమైనప్పుడు బ్యాట్ తో కూడా మెరుపులు మెరిపించగల కెపాసిటీ అతనికి ఉంది. ఐపీఎల్ లో లక్నో టీమ్ అవకాశం ఇవ్వకపోవడంతో, ముంబై లీగ్ ద్వారా తన సత్తా ఏంటో నిరూపించి, వచ్చే సీజన్ కల్లా టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాలని అర్జున్ భావిస్తున్నారు. సచిన్ వారసుడిగా తన మీద ఉన్న ఒత్తిడిని అధిగమించి ఈ లీగ్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.



# ఆర్సీబీ అభిమానుల మండిపాటు!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్‌సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. దీనికి స్పందిస్తూ రవిచంద్రన్ అశ్విన్, హోల్డర్ చేతులు పెద్దవిగా ఉన్నాయని, బంతి అతని చేతుల్లో పూర్తిగా ఇమిడిపోయిందని అన్నారు. అతని వేళ్ల మధ్య గడ్డి ఉన్నంత మాత్రాన బంతి నేలను తాకినట్లు కాదని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచినా.. జేసన్ హోల్డర్‌కు ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చినా.. ఐపీఎల్ చరిత్రలో ఇదో మాయని మచ్చగా మిగిలిపోయే అవకాశం ఉంది. అలాగే, ఈ సంఘటనతో ఆర్సీబీ అభిమానులు మనస్తాపం చెందారన్నది కూడా నిజం.

# రిటైర్మెంట్ వార్తలపై మిచెల్ స్టార్క్ క్లారిటీ.. ఆ పుకార్లు వింటే వింతగా ఉంది అంటూ వ్యాఖ్య



: ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్న ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ తన ఫామ్‌తోనే కాకుండా తన మాటలతోనూ వార్తల్లో నిలిచారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 3 కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించిన స్టార్క్, మ్యాచ్ అనంతరం తన రిటైర్మెంట్ గురించి వస్తున్న వార్తలకు ముగింపు పలికారు.ం

**వార్తల వెనుక అసలు విషయం**

మ్యాచ్ సమయంలో స్టార్క్ బౌలింగ్ చేసే చేతికి భారీగా కట్లు ఉండటంతో, అతను ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదని, త్వరలోనే రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దీనిపై స్టార్క్ స్పందిస్తూ.. "కేవలం చేతికి ఉన్న కట్లు చూసి నేను ఆటకు స్వస్తి పలుకుతానని భావించడం వింతగా ఉంది. నాకు ప్రస్తుతానికి రిటైర్ అయ్యే ఆలోచనే లేదు" అని స్పష్టం చేశారు.

**ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉంది!**

35 ఏళ్ల వయసులో కూడా తన వేగంతో బ్యాటర్లను వణికించగలనని ఈ మ్యాచ్ ద్వారా స్టార్క్ నిరూపించారు. గత కొన్ని నెలలు కేవలం ఫిట్‌నెస్ మీద దృష్టి పెట్టానని, మైదానంలోకి తిరిగి రావడం తనలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆయన రాక పెద్ద ప్లస్ పాయింట్ అని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# జడ్డూ వర్సెస్ కుల్దీప్.. మైదానంలోనే ఒకరినొకరు నెట్టేసుకున్న స్టార్ ప్లేయర్స్!

ఐపీఎల్ 2026లో భాగంగా జైపూర్లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో ఢిల్లీ ఘన విజయం సాధించింది. ఈ పోరులో రసవత్తర క్రికెట్ మాత్రమే కాదు, ఆటగాళ్ల మధ్య ఉన్న స్నేహం కూడా హైలైట్‌గా నిలిచింది. టీమ్ ఇండియా సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ మధ్య జరిగిన ఒక సరదా సంఘటన ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

**భయపెట్టిన జడ్డూ.. తగ్గని కుల్దీప్!**

రాజస్థాన్ ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో ధ్రువ్ జురెల్ అవుట్ అయ్యాక జడేజా బ్యాటింగ్ చేయడానికి క్రీజులోకి వస్తున్నాడు. అదే సమయంలో కుల్దీప్ ఎదురుగా రావడం చూసి, జడ్డూ సరదాగా తన బ్యాట్‌తో అతడిని కొట్టబోతున్నట్లుగా భయపెట్టాడు. కానీ కుల్దీప్ ఏమాత్రం భయపడకుండా జడ్డూ భుజాల మీద చేతులు వేసి.. "ఏం ఆడతావులే గానీ వెళు ్ళ" అన్నట్లుగా వెనక్కి నెట్టేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై నెటిజన్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# వైభవ్‌తో పెట్టుకుంటే అంతేనా? ఢిల్లీ పేసర్‌కు డీమెరిట్ పాయింట్




జైపూర్ వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైల్ జేమీసన్ వేసిన ఒక పదునైన యార్కర్ వైభవ్ సూర్యవంశీని బోల్తా కొట్టించింది. వైభవ్ బ్యాట్ లోపలి అంచుకు తగిలిన బంతి నేరుగా స్టంప్స్‌ను తాకడంతో, అతను కేవలం 4 పరుగులకే వెనుదిరగాల్సి వచ్చింది. అయితే, ఈ వికెట్ కంటే జేమీసన్ చేసిన సంబరాలే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమయ్యాయి.

**అతిగా సంబరాలు చేసుకున్న జేమీసన్**

వికెట్ తీయడం క్రీడలో సహజమే, కానీ జేమీసన్ వైభవ్ ముఖం దగ్గరకు వెళ్లి అరుస్తూ, చప్పట్లు కొడుతూ ఇచ్చిన 'సెండాఫ్' క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 6.8 అడుగుల ఎత్తు ఉన్న జేమీసన్, 15 ఏళ్ల కుర్రాడిపై ఇలా ప్రవర్తించడం సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురవుతోంది.

**నెటిజన్ల ఫైర్**

"తాటి చెట్లంత పెరిగినంత మాత్రాన సరిపోదు, కనీసం క్రీడాకారుడికి ఉండాల్సిన కనీస గౌరవం తెలియాలి" అని చాలామంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సీనియర్ ఆటగాడిగా బాధ్యతాయుతంగా ఉండాల్సింది పోయి, యువ ఆటగాడిని రెచ్చగొట్టడం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.

ఈ ఘటనపై స్పందించిన మ్యాచ్ రిఫరీ, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని అతిక్రమించినందుకు గాను జేమీసన్‌కు ఒక డీమెరిట్ పాయింట్‌తో పాటు వార్నింగ్ ఇచ్చారు. తన తప్పును గుర్తించిన జేమీసన్, ఆ తర్వాత తన ప్రవర్తనపై వివరణ ఇచ్చుకున్నట్లు సమాచారం.

# మహిళలు స్నానం చేస్తుండగా వీడియో తీస్తూ దొరికిపోయిన శ్రీలంక క్రికెటర్లు

ఆటతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నా, బుద్ధి మాత్రం మారలేదు. ఇద్దరు క్రికెటర్లు చిల్లరపనులతో పరువు పోగొట్టుకున్నారు. శ్రీలంక క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు అరెస్ట్ కావడం కలకలం రేపుతోంది. శ్రీలంక అండర్-19 క్రికెట్ జట్టుకు చెందిన ఇద్దరు ఆటగాళ్లు దొంగతనంగా ఒక మహిళా డాక్టర్ వీడియో రికార్డ్ చేస్తూ పట్టుబడ్డారు. ఒక అవమానకరమైన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నారాహేన్‌పిట ప్రాంతంలోని ఒక హోటల్‌లో జరిగినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక మహిళా డాక్టర్ ఫిర్యాదు చేయడంతో క్రికెటర్ల బాగోతం బయటపడింది. బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నప్పుడు మహిళల వీడియో రికార్డ్ చేస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఒక ప్రొఫెషనల్ కాన్ఫరెన్స్ కోసం పలువురు మహిళా డాక్టర్లు ఆ హోటల్‌లో బస చేసినట్లు తెలుస్తోంది. ఆ బాత్‌రూమ్‌లో ఉన్న చిన్న చిన్న రంధ్రాలు, ఖాళీ స్థలాన్ని వాడుకుని ఈ ఆటగాళ్లు మొబైల్ ద్వారా మహిళలు స్నానం చేస్తున్న వీడియోలను రికార్డ్ చేశారు. ఇద్దరు శ్రీలంక క్రికెటర్లు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, అక్కడి కోర్టు రూ. 5 లక్షల వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసు తదుపరి విచారణ మే 25కు వాయిదా వేశారు. రికార్డు చేసిన వాటిలో ఏదైనా వీడియోను ఇంటర్నెట్‌లో షేర్ చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ యువ క్రికెటర్లు హోటల్‌లో కొంతమంది మగవారి వీడియోలను కూడా రికార్డ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. శ్రీలంక క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వాతో పాటు బోర్డులోని ఇతర అధికారులు ఇటీవల రాజీనామా చేశారు. శ్రీలంక క్రికెట్ ఇప్పటికే వివాదాల్లో చిక్కుకుంది. ప్రస్తుతం బోర్డు వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుంది. కొంతకాలం కిందట నుంచి కేంద్రమే క్రికెట్ వ్యవహారాలను చూస్తోంది. 9 మంది సభ్యులతో కూడిన ట్రాన్స్‌ఫార్మేషన్ కమిటీని ఏర్పాటు చేయగా, అందులో మాజీ క్రికెటర్ కుమార్ సంగక్కరను కూడా ఉన్నాడని తెలిసిందే. గత కొన్నేళ్లుగా శ్రీలంక క్రికెట్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకుంది. దాదాపు 4 ఏళ్ల క్రితం టీ20 వరల్డ్ కప్ 2022 టైంలో ఆల్‌రౌండర్ ఆటగాడు దనుష్క గుణతిలకను అత్యాచారం ఆరోపణలపై అరెస్ట్ చేశారు. దిగ్గజ ఆటగాడు తిలకరత్నే దిల్షాన్ కూడా లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్నారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999